నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కర్నూలు | నంద్యాల

మంగళవారం | 17 డిసెంబరు 2024 | పేజీలు 8


స్వర్ణరథం పై విహరించిన

# శ్రీశైల మల్లన్న

- ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆది దంపతులకు ప్రత్యేక పూజలు
- ఆలయ నాలుగు మాడవీధుల గుండా వైభవంగా స్వర్ణరథోత్సవం
- స్వర్ణరథోత్సవం ముందు ఆకట్టుకున్న కళా బృందాల కోలాటం



రథంపై కొలువుతీరిన స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీశైల శ్రీభ్రమరాంబమల్లికార్జున స్వామి అమ్మవార్లు స్వర్ణరథంపై విహారించారు. ఆరుద్రోత్సవంలోభాగంగా సోమవారం మిగతా 2లో

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు మానవతా కోణంలో ఆలోచించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమీక్ష నిర్వహించి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, డీఆర్వో రాము నాయక్, స్పెషల్ డి ప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కరించే దిశలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రెండు రోజుల పాటు జరిగిన కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రస్తావించిన అంశాలపై కలెక్టర్ అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. సాగునీటి సంఘాల ఎన్నికలు విజయవంతం చేసిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారులను కలెక్టర్ అభినందించారు. మిగతా 2లో

ప్రజా సమస్యలను

# మానవతా కోణంలో పరిష్కరించండి



వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

అర్జీలను తప్పనిసరిగా

# ఆన్‌లైన్‌లో రిజిష్టర్ చేయాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష



ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరిస్తున్న కలెక్టర్, జేసి

**కర్నూలు,మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ప్రజాసమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా కలెక్టర్, జేసీ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో పీజీఆర్ఎస్‌కు సంబంధించి అర్జీల పరిష్కారం బాగానే ఉందని, ఇంకా మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పీజీఆర్ఎసూకు సంబంధించి వచ్చిన అర్జీలను రిజిస్ట్రేషన్ చేయకుండా తీసుకుంటున్నట్లు ఫీడ్‌బ్యాక్ వచ్చిందని, అలా చేయకూడదని, అర్జీలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అర్జీ పరిష్కారం అయిన తర్వాత ఎండార్స్‌మెంట్‌తోపాటు మిగతా 2లో

రూ.400 కోట్ల నిధులతో

# సోలార్ ఇండస్ట్రీస్ ప్లాంట్ నిర్మాణం

- 300 మందికి పైగా ఉద్యోగ అవకావాలు కల్పిస్తాం
- చెప్పిందే చేస్తాం..ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ




2లో

సోలార్ ప్లాంట్‌కు భూమి చేస్తున్న ఎమ్మెల్యే

నాలుగు గ్రామాల్లో

# రెవెన్యూ సదస్సులు

- 6 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు 3,739 అర్జీలు



**కర్నూలు, మేజర్ న్యూస్ :** రెవెన్యూ సదస్సుల్లో భాగంగా కర్నూలు జిల్లాలో సోమవారం 4 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ నెల 6వ తేదీన సదస్సులు ప్రారంభం కాగా సోమవారం వరకు 3,739 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. సోమవారం కర్నూలు రెవెన్యూ డివిజన్లోని ఓర్వకల్లు మండలం కొమరోలు, ఆదోని రెవెన్యూ డివిజన్‌లోని మిగతా 6లో

ఇంటర్ విద్యార్థిని

# ఆత్మహత్యాయత్నం..?

- కర్నూలు చైతన్య కళాశాలలో సంఘటన
- ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం..?
- కేసు మాఫీ చేసేందుకు విశ్వ ప్రయత్నాలు..?
- కళాశాలలో సీసీ ఫుటేజీ మాయం

2లో

ప్రజలకు అభివృద్ధి చేసే దమ్ము కావాలి గాని

# మీసాలతో పనేంటి..!

- బెదిరింపులకు బెదరకుండా పోరాటం చేసిన దమ్ము బీవీ జయనాగేశ్వరరెడ్డికి టన్నుల కొద్దీ ఉంది..
- ముస్లిం మైనారిటీకి చెందిన పోలీసు అధికారిపై మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డి దుర్భాషలాడారు..
- నా తండ్రి బీవీ మోహన్ రెడ్డికే కాదు, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చెన్నకేశవరెడ్డి కూడా మీసాలు లేవు ..
- ఎమ్మిగనూరును అన్ని రకాల అభివృద్ధి చేసింది ఈ మీసాలు లేని బీవీ జయనాగేశ్వరరెడ్డినే ..
- మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డిపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

7లో

## ప్రజా సమస్యలను మానవతా కోణంలో పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రతి సమస్యను మానవతా కోణంలో ఆలోచించి గడువులోగా ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. గడువులోగా నాణ్యతగా పరిష్కరించకపోవడం వల్లే జిల్లా ప్రగతి కుంటుపడుతోందన్నారు. ప్రతిశాఖలో ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేశామని ఇందులో చురుకైన బాధ్యత కలిగిన అధికారులను నియమించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రజాభివృద్ధికి సంబంధించి అన్ని శాఖల సమాచారం సమీక్షితం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. జిల్లాలో జరిగే అన్ని శాఖల కార్యకలాపాలపై ప్రభుత్వం నిఘా పెట్టిందని ప్రభుత్వ ఆదేశాల మేరకు జాగ్రత్తగా పనులు చేసుకోవాలన్నారు. ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకు సుపరిపాలన వారోత్సవాలు నిర్వహిస్తోందని ఈమేరకు ప్రజా సర్వీసులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యుత్ ఆదా సంబంధిత అంశాల గోడపత్రికను ఆవిష్కరించారు. 187 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

## అర్జీలను తప్పనిసరిగా ఆన్‌లైన్లో రిజిస్టర్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అందుకు సంబంధించిన విచారణ నివేదికలను కూడా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాన్నారు. రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు తీసుకున్న తర్వాత ప్రింటెడ్ రసీదు ఇవ్వడం లేదని ఫీడ్‌బ్యాక్ వచ్చిందని, తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. సీఎంఓ గ్రీవెన్స్‌కు సంబంధించి ఏడు అర్జీలు పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జేసీ బి.నవ్య, డీఆర్‌వో వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేడు 27 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలుజిల్లాలో మంగళవారం 27గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలం లోని అల్వాల్ గ్రామం, నందవరం మండలం లోనిధర్మాపురం గ్రామం, ఎమ్మిగనూరు మండలంలోని దివ్వెబెట్ట గ్రామం, కోసిగి మండలంలోని భీంపల్లి గ్రామం, మంత్రాలయం మండలంలోని మాలపల్లి గ్రామం, పెద్దకడబూరు మండలంలోని చిన్న కడుబూరు గ్రామం, ఆదోని మండలంలోని పెసల బండ గ్రామం,సుల్తానాపురం గ్రామం, హొళగుంద మండలంలోని పాండవగల్లు గ్రామం,కౌతాళం మండలంలోని ఉప్పరల్ల గ్రామం. కుంతలహాలు గ్రామంలో సదస్సులు నిర్వహించనున్నారు.

**కర్నూలు రెవిన్యూ డివిజన్‌లో :** కర్నూలు రెవెన్యూ డివిజన్లోని ఓర్వకల్లు మండలంలోని ఉప్పలపాడుగ్రామం, కల్లూరు మండలంలోని దూపాడు గ్రామం, వెల్దుర్తి మండలం లోని కల్లూరు గ్రామం, వెల్దుర్తి మండలంలోని పుల్లగుమ్మి గ్రామం,కోడుమూరు మండలంలోని ముడుమలకుర్తి గ్రామం, కర్నూలు రూరల్‌లోని పి.రుద్రవరం గ్రామం, గూడూరు మండలంలోని పొన్నకల్లు గ్రామం, సి.బెళగల్ మండలంలోని పలుకు దొడ్డి గ్రామంలో సదస్సుల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

**పత్తికొండ రెవిన్యూ డివిజన్ లో :** పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని పత్తికొండ మండలం నలకదొడ్డి గ్రామం, క్రిష్ణగిరి మండలంలోని కటారికొండ గ్రామం, మదికేర మండలంలోని మద్దికేర వెస్ట్ గ్రామం, ఆలూరు మండలంలోని కురుకుంద గ్రామం, చిప్పగిరి మండలంలోని గుమ్మనూరు గ్రామము, ఆస్పరి మండలంలోని జోహారాపురము గ్రామం, హాళహర్వి మండలంలోని చింతకుంట గ్రామము, సిరుగాపురము గ్రామం,దేవనకొండ మండలంలోని నల్లచెలిమల గ్రామము లో సదస్సులు నిర్వహించనున్నారు.

# స్వర్ణరథంపై విహరించిన శ్రీశైల మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)

వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం, విశేష పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోక కల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు.తరువాత రథారూఢులైన శ్రీస్వామి, అమ్మవార్లకు విశేష పూజలు జరిపించి అనంతరం ఉదయం 7.30గంటలకు స్వర్ణరథోత్సవాన్ని ప్రారంభించారు.ఆలయ మహాద్వారం ముందుభాగం నుంచి ఆలయ నాలుగు మాడ వీధులగుండా ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది.సంప్రదాయ కళల పరి రక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం,డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు,గిరిజన చెంచు నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎం. శ్రీనివాసరావు,అసిస్టెంట్ కమీషనర్ ఈ.చంద్రశేఖరరెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం.



నరసింహారెడ్డి, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు,అర్చక స్వాములు, వేదపండితులు,పలు విభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది,శివ సేవకులు పాల్గొన్నారు.

## రూ.400 కోట్ల నిధులతో సోలార్ ఇండస్ట్రీస్ ప్లాంట్ నిర్మాణం

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్:**

ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పానని ఈరోజు సోలార్ ప్రాజెక్టును నియోజకవర్గానికి తీసుకువచ్చి మాట నిలబెట్టుకున్నానని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గోవిందపల్లె గ్రామంలో సోలార్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో భర్త భార్గవ్‌రామ్‌నాయుడుతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా 400 కోట్ల నిధులతో గోవిందపల్లె గ్రామంలో సోలార్ ఇండస్ట్రీస్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మా అమ్మ శోభా నాగిరెడ్డి, జయంతి మా అబ్బాయి వీర నాగిరెడ్డి పుట్టినరోజు కూడా ఒకేరోజు కావడం ఈ ఇండస్ట్రీకి ఇదే రోజున భూమి పూజ చేయడం అనేది చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. ఎన్నికల హామీలో భాగంగా 5000మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు జాబ్‌మేళాలు ఏర్పాటు చేసి ఉద్యోగ నియామకాలు చేస్తున్నామన్నారు. ఈ సోలార్ ప్రాజెక్టులో 300మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ అంతటా ఎస్.ఎ, ఈ.ఎల్ కంపెనీ వారు 10చోట్ల ప్లాంట్ నిర్మాణాలు చేస్తుండగా సి.ఎం చంద్రబాబునాయుడు, లోకేష్‌తో మాట్లాడి ఆ 10 ప్లాంట్‌లలో 1. ఆళ్లగడ్డకు తీసుకొని రావడం నిరుద్యోగులకు శుభవార్త అన్నారు. ఆళ్లగడ్డలో జరుగుతున్న అభివృద్ధిపై వైకాపా నాయకులు ఇప్పుడు మాట్లాడకుండా గొడవలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు గురించి మాట్లాడకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. రైతులకు అన్యాయం జరిగిందని వైకాపా నాయకులు కలెక్టర్‌ను కలిశారు. అయితే అక్కడికి వెళ్లిన వారందరూ రైతుల భూములు లాక్కున్న వారు నాసిరకం సీడ్ ఇచ్చి రైతులను మోసం చేసినవారు రియల్ ఎస్టేట్‌లో మోసం చేసిన వారే ఉన్నారన్నారు.ఐదు వందల ఎకరాల విస్తీర్ణంలో రూ. 400 కోట్ల అంచనా వ్యయంతో వంద మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఢిల్లీకి చెందిన ఎస్ఈఏఎల్ కంపెనీ వారు ఈ సోలార్ ప్లాంట్ నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఇండస్ట్రీ ప్రతినిధులు, తేదేపా మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బోరెడ్డి లక్ష్మి రెడ్డి, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన ధనుర్మాస పూజలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంశ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం వేకువజామునే గోదాదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ధనుర్మాస పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం..?

**కర్నూలు క్రైం,మేజర్‌న్యూస్ :** కర్నూలు నగర శివారులోని చైతన్య మహిళ జూనియర్ కళాశాల క్యాంపస్‌లో ఒక విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది.అయితే ప్రమాదవశాత్తు జరిగిందా..లేక విద్యార్థినీ చదువు వత్తిడితో ఆత్మహత్య చేసుకుందా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. పోలీసులు మరియు ఆర్ఐఓ మరియు కళాశాల యాజమాన్యం తెలిపిన వివరాల మేరకు.. నందికొట్కూరు పట్టణానికి చెందిన మద్దిలేటి అపర్ణల కూతురు ప్రమీలా రాణి కర్నూలు నగర శివారులోని చైతన్య మహిళ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరం చదువుతుంది.సోమవారం ఉదయం 6 గంటల నుండి 7 గంటల సమయంలో మొదటి అంతస్తులో నుండి ప్రమీలారాణి కిందపడి తీవ్రగాయాలపాలైంది.ఇది గమనించిన కళాశాల యాజమాన్యం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.అయితే అక్కడ డాక్టర్లు లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరంఒంటి గంట ప్రాంతంలో తల్లిదండ్రులకు సమాచారాన్ని అందజేశారు.విషయం తెలుసుకున్న విద్యార్థినీ తల్లిదండ్రులు ఆసుపత్రికి వచ్చి తన కూతురి ప్రమాదానికి గురైన కారణాలు తెల్పలని యాజమాన్యాన్ని అడగగా మొదట కళాశాలలో డైనింగ్ హాల్లో కింద పడడంతో దెబ్బలు తగిలాయని చెప్పి మధ్యాహ్నం మొదటి అంతస్తు నుంచి కింద పడిందని అన్నారు. తర్వాత కళ్ళు తిరిగి కింద పడిందని అన్నారు. ఆ తర్వాత మొదటి అంతస్తులో గ్రిల్ లేకపోవడంతో



చికిత్స పొందుతున్న విద్యార్థినీ ప్రమీలారాణి

ప్రమాదవశాత్తు కింద పడిందని అన్నారు. ఇలా పొంతన లేని సమాధానాలన్నీ విద్యార్థిని తల్లిదండ్రులకు అనుమానం వచ్చి విద్యార్థినీ తల్లిదండ్రులు సిసి టీవీ ఫుటేజీని చూపమని అడగగా ఆన్‌లైన్‌లో ఉంది రికార్డు కాలేదని చెప్పడంతో తల్లిదండ్రులు తన కూతురు ప్రమాదవశాత్తు కింద పడిందా ..వత్తిడికి గురై కింద పడి ఆత్మహత్యకు పాల్పడిందా అనే అనుమానం ఉందని, సదరు వ్యవహారంలో కళాశాలలో చదువుకు సంబంధించి తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేస్తున్నారని, పరీక్షల కాలం రావడంతో విద్యార్థులకు తలకు మించిన షెడ్యూల్ ఇచ్చి.. విపరీతమైన ఒత్తిడితో చదివించడం మార్కులు రాకపోవడంతో అదే స్థాయిలో మందలించడం జరుగి ఉంటుందని అందుకే తమ కూతురు ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇది గమనించిన యాజమాన్యం జరిగిన సంఘటనను బయటకు పొక్కకుండా ఉండేందుకు అధికారులను మేనేజ్ చేసేపనిలో పడ్డారు.ఉదయం ఏడు గంటల లోపు సంఘటన జరిగినా రాత్రి వరకు ఈ విషయంపై స్పష్టమైన



మాట్లాడుతున్న విద్యార్థినీ తండ్రి మద్దిలేటి

సమాచారం బయటకు రాలేదు. అయితే ఈ అనుమానాలకు సమాధానం చెప్పే సీసీ ఫుటేజ్ మాయ మవడం గమనార్హం.. ఇదంతా కళాశాల నిర్వాహకులు చేసిన మాయగా పలు విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి.

**ఆర్ఐఓ గురువయ్య శెట్టి వివరణ :** ఆర్ఐఓ గురువయ్య శెట్టిని వివరణ కోరగా విద్యార్థినీ ప్రమాదానికి గురైందన్న విషయం తెలియగానే కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించి అనంతరం ప్రభుత్వాసుపత్రిలో ఉన్న విద్యార్థినీ ప్రమీలారాణిని పరామర్శించి జరిగిన విషయాన్ని తెలుసుకొనేందుకు ప్రయత్నించామన్నారు.అయితే విద్యార్థినీకి తీవ్ర గాయాలు కావడంతో మాట్లాడే పరిస్థితి లేక కొద్ది కొద్దిగానే మాట్లాడుతుండడంతో ఏం జరిగిందన్న విషయం తెలియరాలేదని తెలిపారు. యాజమాన్యం చెప్పే వివరణ ,తల్లిదండ్రులు చెప్పే వివ రణను పరిశీలించడం జరిగిందని విద్యార్థినీ ప్రమాదం నుండి బయటపడిన తరువాత జరిగిన విషయం పై పూర్తి సమాచారం తెలుస్తుందన్నారు.

**చైతన్య కళాశాల డీన్ మురళి వివరణ :** ఈ విషయంపై చైతన్య కళాశాల డీన్ మురళిని వివరణ కోరగా.. ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరం చదివే విద్యార్థిని కింద పడిందన్నారు. ప్రమాదవశాత్తు ఆవిద్యార్థిని కింద పడిందని ఆయన తెలిపారు. చదువుకు సంబంధించి కానీ ఇతర విషయాలకు సంబంధించి గాని ఎలాంటి ఒత్తిడి లేదని.. ఇందులో ఎలాంటి వివాదం లేదని ఆయన స్పష్టం చేశారు.



విద్యార్థినీని పరిశీలిస్తున్న ఆర్ఐఓ

ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ సమాధానం ఇస్తూ కళాశాల విషయంపై తమకు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. ఆ విషయంపై విచారణ అనంతరం తగిన ఆధారాలతో కేసు నమోదు చేస్తామన్నారు. ఏది ఏమైనా విద్యార్థినీ ప్రమాద విషయంలో ఏం జరిగిందన్న విషయం తోటి విద్యార్థుల ద్వారా కానీ ,కళాశాల సిసి ఫుటేజీ ద్వారా కానీ బయటపడే అవకాశాలున్నాయి.మరీ దీని పై జిల్లా కలెక్టర్ ,విద్యాశాఖ అధికారి ,పోలీసులు ఏ విధంగా చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది..

# ప్రజా సమస్యలను నిర్దేశిత సమయంలో పరిష్కరించండి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే సమస్యలను తప్పనిసరిగా నిర్దేశిత సమయంలోపు పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో 13వినతులను కమిషనర్ స్వీకరించారు. చట్ట పరిధిలోని సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని అర్జీదారులకు కమిషనర్ హామీ ఇచ్చారు. చింతలమునినగర్‌లో రహదారులు, మురుగుకాల్వలు నిర్మించాలని కాలనీవాసులు కోరినట్లు తెలిపారు. కళావతినగర్‌లో వీధిదీపాలు వెలగడం లేదని స్థానికులు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. రాధానగర్, రేణుకనగర్‌లో డ్రైనేజీ కాలువలు నిర్మించాలని కాలనీ వాసులు కోరినట్లు తెలిపారు. ఈ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో


అర్జీ అందిస్తున్న ప్రజలు

అదనపు కమిషనర్ ఆర్‌జివి.క్రిష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ఆరోగ్యాధికారి విశ్వేశ్వరరెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటీప్లానర్ ప్రదీప్‌కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ సత్యనారాయణ, టీపీఆర్‌వో వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు బలమైన పునాదులు అవసరం


మాట్లాడుతున్న డీఈవో శామ్యూల్‌పాల్

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మండల ప్రాథమిక పాఠశాల్లోని విద్యార్థులు భాష, గణితంలో పునాది బలంగా ఉంటేనే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌పాల్ అన్నారు. బి.తాండ్రపాడు గ్రామంలోని శ్రీలక్ష్మి శ్రీనివాస కళాశాలలో ఎఫ్ఎల్ఎన్ జిల్లా స్థాయి 6రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతులను, టెక్నాలజీలను ఉపయోగించాలని, విద్యార్థులకు స్నేహపూర్వక వాతావరణంలో అభ్యసనం జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ రమేష్, ఏఎంఓ డాక్టర్ షేక్‌రఫి, కేఆర్‌పీలు, డీఆర్‌పీలు పాల్గొన్నారు.

### ఉర్దూ పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్

## గుండెపోటుతో మృతి

### టీడీపీ నాయకుల నివాళి


మృతి చెందిన బగిలి ఖాజాసాహెబ్ ( ఫైల్ ఫోటో)

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లకు చెందిన టీడీపీ మైనార్టీ నాయకుడు, ఉర్దూపాఠశాల కమిటీ చైర్మన్ బగిలి ఖాజాసాహెబ్ గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. మందకల్లు జాతరకు వ్యాపార నిమిత్తం వెళ్లాడు. అక్కడ వ్యాపారం చేస్తుండగానే బీపీ పడిపోయి గుండెపోటు వచ్చింది. దీంతో అక్కడే నేలకొరిగాడు. ఈయనకు భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. మృతి చెందిన వార్త తెలుసుకున్న గోనెగండ్ల టీడీపీ నాయకులు విషాదం వ్యక్తం చేశారు. ఖాజా సాహెబ్ ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోనెగండ్ల టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఖాజాసాహెబ్ మృతి పార్టీకి తీరని లోటని వారన్నరు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రమేష్నాయుడు, నూరసాహెబ్, రంగస్వామినాయుడు, వినోద్ గౌడ్, డాక్టర్ మిన్నల్ల, గౌండరహంతుల్లా, కొత్తింటి ఫకృద్దీన్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# డీఎంహెచ్‌వోపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రైవేటు నర్సింగ్ కళాశాలలు ఫీజుల దందా కొనసాగిస్తున్నాయని, డీఎంహెచ్‌వోపై చర్యలు తీసుకోవాలని ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సెస్, నర్సింగ్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయుడు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. డీఎంహెచ్‌వో నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారన్నారు. దీనిపై విచారణ చేయాలని కోరారు.

# విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈ ఉమాపతి అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం నగరంలోని పవర్‌హౌస్ కాంపౌండ్ నుంచి కలెక్టర్ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్‌ను పొదుపుగా వాడుకుంటే ఎంతో మేలు అన్నారు. అవసరం లేని ప్రదేశాల్లో లైట్లు, ఫ్యాన్లు బంద్ చేయాలన్నారు. ఈ ర్యాలీలో విద్యుత్ శాఖ ఏడీఈలు, ఏఈలు, జేఈలు, ఏఏఓలు, అకౌంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాదులకు శిక్షణ



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి పాండురంగారెడ్డి

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** నగరంలోని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయ భవనంలో సోమవారం కర్నూలు, నంద్యాల జిల్లాల న్యాయవాదులకు జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు పాండురంగారెడ్డి 40గంటల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం హైకోర్టు అన్ని జిల్లా కోర్టుల్లో మధ్యవర్తిత్వం ప్రవేశపెట్టాలని తీర్మానించిందన్నారు. ఇందులో భాగంగానే న్యాయవాదులకు మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 89కింద పరిగణించేదే మధ్యవర్తిత్వమన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# క్రైం స్పాట్

## గొర్రెలపై కుక్కలు దాడి

### 9 గొర్రెలు మృతి - లక్షల్లో ఆస్తినష్టం


మృతి చెందిన గొర్రెలు

**కోసిగి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పల్లెపాడు గ్రామంలో గొర్రెలపై కుక్కలు దాడిచేశాయి. ఈ దాడుల్లో 9గొర్రెలు మృతిచెందినట్లు బాధితుడు తిమ్మారెడ్డి వాపోయారు. సోమవారం తెల్లవారుజామున గొర్రెల నివాసముండే గొర్రెలదొడ్డిలోకి ఒక్కసారిగా కుక్కలు మందపై దాడిచేయడంతో గొర్రెలు చెల్లాచెదురుగా వెళ్లిపోయాయని దొరికిన గొర్రెలను కుక్కలు ఇష్టానుసారంగా దాడులుచేసి ఎక్కడపడితే అక్కడ కరవడంతో 9గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయి. ఈ విషయాన్ని గమనించి గొర్రెల దొడ్డి దగ్గరకు పోయేలోపు కుక్కలు అక్కడి నుండి పారిపోయినట్లు బాధితుడు తెలిపారు. ఒక్కొక్క గొర్రె విలువ 10వేల నుండి 20వేల రూపాయల వరకు విలువుచేసేవని దీనితో దాదాపుగా లక్షల్లో ఆస్తినష్టం జరిగిందని బాధితుడు బోరున విలపించాడు. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బెల్లపు ఊట ధ్వంసం - కేసు నమోదు


బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిఐ కిషోర్‌కుమార్

**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి సారా తయారికి సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సోమవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని భవనాశివంక అటవీ ప్రాంతంలో దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో నాటుసారా తయారికి సిద్ధంగా ఉన్న 1300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామన్నారు. నాటుసారా తయారీ చట్టరీత్య నేరమని, నాటుసారా తయారికి పాల్పడితే ఎంతటివారైనా సహించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు వీరస్వామి, జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ముడుమాలలో విషాదం..!

### గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి - విషాదంతో నిండిన దళితవాడ


మల్లెపోగు మద్దిలేటి ( ఫైల్ ఫోటో)

**సి.బెలగల్ క్రైమ్ న్యూస్ :** మండల పరిధిలోని ముడుమాల గ్రామములో సోమవారం విషాదం చోటు చేసుకుంది. రాబడిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన మల్లెపోగు మద్దిలెట్టి (45)గుండెపోటుతో మృతి చెందాడంతో దళిత వాడలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉదయం నుండి పొలంలో పనిచేస్తున్న మద్దిలేటి మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఒక్కసారిగా కుప్పకులడంతో ఇది గమనించిన చుట్టూ పక్కల వారు వెంటనే కుటుంబీకులకు సమాచారం ఇవ్వగా వైద్యంకోసం పెంచికలపాడు విశ్వ భారతి జనరల్ హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గ మధ్యంలో కన్నుమూశాడని సమాచారం మృతునికి భార్య ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె కలరు, మృతుని కుటుంబం ఒక్క ఎకరం పొలంతో పాటు మరికొంత పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటు జీవించేవారు గత నాలుగుసంవత్సరాలుగా వ్యవసాయంలో నష్టాలే చవిచూశాయని అప్పుల ఒత్తిడి వల్లే గుండెపోటు సంభవించిందని కుటుంబీకులు తెలిపారు. గత ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. మద్దిలేటి మృతి కుటుంబానికి తీరని లోటని తెలిపారు.

# కొత్తరేషన్ డీలర్ల కొరకు దరఖాస్తు చేసుకోండి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండల పరిధిలోని ఖాళీగా ఏర్పడిన నిత్యావసర వస్తువుల పంపిణీ చౌక దుకాణాలకు శాశ్వత ప్రాతిపదికపై రేషన్ డీలర్ల నియామకం కొరకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కోవెలకుంట్ల ఇన్‌చార్జ్ తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దరఖాస్తు దారులు ఈనెల 16 నుంచి 23వ తేదీలోపు రిజిస్టర్ పోస్టు ద్వారా కానీ, స్వయంగా కానీ తమ దరఖాస్తులను డోన్ రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో అందించవచ్చునని అన్నారు. దరఖాస్తు దారులు రిజర్వేషన్ క్యాటగిరి ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కోవెలకుంట్ల మండలంలో ఎం గోవిందిన్నె బీసీ-ఈ, పెద్దకొప్పెర్ల బీసీ-ఏ, కోవెలకుంట్ల ఓసీ కేటగిరీల కింద కేటాయించడం జరిగిందని, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## – జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారవ వేదిక ద్వారా వచ్చిన అర్జీలపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. సోమవారం నగరంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేది కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఈ కార్యక్రమానికి 93ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని..!

– ఆన్‌లైన్‌లో క్రెడిట్‌కార్డు అమౌంట్ పెంచుతామని ఫోన్ చేసి నా క్రెడిట్ కార్డు నుంచి రూ. 80వేలు తీసుకున్నారని కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సూదేపల్లె సురేష్ ఫిర్యాదు చేశారు.

– మా గుడిసెను ఆక్రమించుకోవాలని నన్ను, నా బిడ్డను ఇబ్బందులకు గురిచేస్తున్న కొందరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జొహరాపురం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ జి.బిందుమాధవ్

– అందరికీ రావాల్సిన ఆస్తి భాగాలను పంచనివ్వకుండా నా కుమారుడు లోకేష్‌శర్మ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని కర్నూలుకు చెందిన గోవిందమ్మ ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సీఐ ఇబ్రహీం పాల్గొన్నారు.

### గంగగౌరి హౌసింగ్ సొసైటీ అధ్యక్షునిగా

# అజంత వెంకటస్వామి ఎన్నిక

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు పరిధిలోని గంగగౌరి హౌసింగ్ సొసైటీ ఎన్నికలు సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఎన్నికల అధికారి పి.లక్ష్మీ కాంతరెడ్డి, పర్సన్ ఇన్‌చార్జి రామక్రిష్ణ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కమిటీ అధ్యక్షునిగా అజంత వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా టంకుపెట్టెల శ్రీనివాసులు, కార్యదర్శిగా జి.శ్రీనివాసులు, కోశాధికారిగా ఎస్.శేషశయన, కార్యవర్గ సభ్యులుగా లోకన్న, పాలూరు శివన్న, ఎద్దుల వెంకటేష్, టివిఎ.వేదప్రకాష్, జలగిరి వెంకటేష్‌లు ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు అజంతా వెంకటస్వామి మాట్లాడుతూ నగరంలోని గంగపుత్రుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి సంఘటనల జరుగకుండా ఎన్నికలు జరిగాయన్నారు.


ఎన్నికలు నిర్వహిస్తున్న దృశ్యం

### వైసీపీ మహిళా కార్యకర్త సుశీలమ్మకు నివాళులు అర్పించిన

# ఎమ్మెల్యే విరుపాక్షి, శశికళ కృష్ణ మోహన్ దంపతులు


పచ్చారి సుశీలమ్మ కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి, శశికళ లు.

**ఆలూరు,మేజర్ న్యూస్:** ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామంలో వైసిపి మహిళా నాయకురాలు మొలగవల్లి శశికళ కృష్ణ మోహన్ సోదరి పచ్చారి సుశీలమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఎమ్మెల్యే విరుపాక్షి,బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణ మోహన్ దంపతులు గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుశీలమ్మ గత ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి చెల్లెలు శశికళ కృష్ణ మోహన్ తో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించిందన్నారు. అలాగే వారి కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు.సుశీలమ్మ మృత దేహానికి పలువురు గ్రామ వైసీపీ నాయకులు నివాళులర్పించారు.

# మహనీయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

### రిటైర్డ్ ఇన్స్పెక్టర్ షేక్ ఇక్బాల్ మహమ్మద్

### జడ్పీ హైస్కూల్ కు స్టడీ మెటీరియల్ స్పోర్ట్స్ కిట్లు అందజేత



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** దేశ ఆర్థిక పురోగతికి సేవలందించిన మహ నీయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని రిటైర్డ్ ఇన్స్పెక్టర్ షేక్ ఇక్బాల్ మహమ్మద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 60 వేల రూపాయల విలువగల స్పోర్ట్స్ కిట్లు 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి దేశ అభివృద్ధికి మూలమని ఏపీజే అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తుల ఆశయాలను విద్యార్థులు అందిపుచ్చుకొని మెరుగైన సమాజం నిర్మించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వచ్ఛందంగా పాఠశాల విద్యార్థుల కొరకు, స్పోర్ట్స్ కిట్లు,పదవ తరగతి విద్యార్థుల స్టడీ మెటీరియల్, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రత కొరకు దాదాపు 60000 రూపాయల వితరణ ఇవ్వడం గొప్ప విషయమని, గ్రామస్తులను కూడా భాగస్వామ్యం చేయడం చేత పాఠశాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. విద్యార్థులకొరకు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, టిడిపి నాయకులు విజయవాడ స్పందించి 2000 రూపాయల నగదును ప్రకటించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. అనంతరం వారు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మాస్టర్ చెక్కల మద్దిలేటి, గైడ్ కెప్టెన్ లు రాజీవ్ కుమారి, కళావతి, ఉపాధ్యాయులు హన్నాసైమన్, గౌరీ నందన రెడ్డి, ప్రేమ కుమార్, లింగస్వామి, బోధ నేతర సిబ్బంది తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రెవెన్యూ గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ విద్యాసాగర్ కోరారు. సోమవారం మండల పరిధిలోని కొమరోలు గ్రామంలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించి సమస్యల పరిష్కారం కోసం అర్జీలు ఇవ్వడం జరిగిందని అనిత గడువులోపు వాటికి పరిష్కారం చూపుతామని తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేర్ శంకర్ మాణిక్యం, కాల్వబుగ్గ ఆలయ ఈవో మద్దిలేటి, గ్రామ సర్పంచ్ రామచంద్రుడు, గ్రామ రెవెన్యూ సిబ్బంది వివిధ గ్రామాలకు చెందిన వీఆర్వోలు సర్వేర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# సిపిఎం మండల కార్యదర్శి గా బి నాగన్న

### మూడవ మహాసభలో ఏకగ్రీవంగా మండల కమిటీని ఎన్నుకున్న ప్రతినిధులు



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా బి నాగన్న మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. సిపిఎం పార్టీ మండల మూడవ మహాసభలో ఏకగ్రీవంగా ప్రతినిధులు మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శిగా బి నాగన్న, కమిటీ సభ్యులుగా జి శ్రీధర్, బి చంద్రబాబు నాయుడు, ఎస్ మధుసూదన్, బి వెంకటేశ్వర్లు, వి సుధాకర్, పీచాంద్ భాష, టి మల్లేష్, మద్దిలేటిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ మండల కార్యదర్శిగా మూడవసారి తనని ఎన్నుకున్నందుకు జిల్లా నాయకత్వానికి, పార్టీ ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మండలంలో నెలకొన్న సమస్యలపై రాబోయే రోజుల్లో నిరంతరం పోరాడుతామని అన్నారు.

### ఇన్‌కాం, క్యాస్ట్ సర్టిఫికేట్ల కోసం ఇబ్బంది పడుతున్న

# యర్రగుంట్ల గ్రామ ప్రజలు

**శిరివెళ్ళ, మేజర్‌న్యూస్ :** శిరివెళ్ళ మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో రెండు సచివాలయాలు ఉన్నా ఇన్‌కాం, క్యాస్ట్ సర్టిఫికేట్ల కోసం విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక సచివాలయంలో ఆపరేటర్ సెలవులో ఉండటం, మరో సచివాలయంలో ఆపరేటర్లు ఉన్నా సిస్టం పని చేయడం లేదని చెప్పడం, ఇలా కుంటి సాకులతో ఇన్‌కాం, క్యాస్ట్ సర్టిఫికేట్ల కోసం ప్రజలు మీ సేవను ఆశ్రయించడం తప్పడం లేదు. మీ సేవా నిర్వాహకులు ఉంటేనే ఈ సర్టిఫికేట్లు అప్లై చేయడం జరుగుతుందని, వారు కూడా లేక సచివాలయాల చుట్టూ తిరుగలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని యర్రగుంట్ల గ్రామ ప్రజలు తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి సచివాలయాల సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆ రోజు చెప్పడం జరిగింది. ఈ రోజు సచివాలయాల్లో ఆపరేటర్లు లేక, సిస్టమ్‌లు పని చేయక ఈ రోజు పరిస్థితులు ఇలా ఇబ్బంది కరంగా ఉన్నాయని విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.

# విజయ డెయిరీ డైరెక్టర్ల పదవులకు నామినేషన్లు

### ఏకగ్రీవమైన 2 డైరెక్టర్ పదవులు

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** బండి ఆత్మకూరు గ్రామంలోని ఖాళీగా ఉన్న విజయడెయిరీకి సంబంధించిన 2 డైరెక్టర్ల ఎన్నికలకు సోమవారం నామినేషన్లు స్వీకరించారు. డెయిరీలో మొత్తం పదిమంది సభ్యులు ఉండగా ఇరువురు డైరెక్టర్లు గుర్రప్ప, మిదుతూరు శేఖర్ల పదవీకాలం అయిపోవడంతో ఇరువురి డైరెక్టర్ల పదవీలను భర్తీ చేసేందుకు నామినేషన్లు స్వీకరించారు. విజయ డెయిరీకి చెందిన మధుసూదన్‌రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించి పోలీసు బందోబస్తుల మధ్య నామినేషన్ల ప్రక్రియను ఏర్పాటు చేయించారు.



నామినేషన్‌కు సంబంధించి ఎవరు అభ్యర్థులు రాకపోతే పదవీ విరమణ పొందిన అభ్యర్థులని తిరిగి డైరెక్టర్లుగా కొనసాగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం అయినా కూడా నామినేషన్ వేయడానికి ఎవరూ రాకపోవడంతో ఎన్నికల అధికారి వేచి చూడాల్సి వచ్చింది. మధ్యాహ్నం ఇరువురు వ్యక్తులు బోరెడ్డి నిరంజన్‌రెడ్డితోపాటు వర్లపురెడ్డి కృష్ణారెడ్డిలు తమ నామినేషన్లను ఎన్నికల అధికారికి అందజేశారు. తర్వాత ఎవరూ రాకపోవడంతో ఇరువురు డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

# కనుల పండుగగా భద్రకాళి విగ్రహ ప్రతిష్టాపన

★ నూతన గోపురంపై కలశ ప్రతిష్టాపన
★ రెండురోజులుగా నాగులదిన్నెలో వేడుకలు



విగ్రహ ప్రతిష్ట చేపడుతున్న దృశ్యం

**నందవరం, మేజర్‌న్యూస్ :** నందవరం మండలం లోని నాగులదిన్నె గ్రామంలో కనుల ఎండుగ గా శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో భద్రకాళి అమ్మవారి విగ్రహప్రతిష్ట వేడుకలు నిర్వహించారు. దాతల సమాయంలో ఆలయం రాజగోపురం , కలస ప్రతిష్ట పైజా కార్యక్రమాలు రెండురోజులుగా వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం అమ్మవారి విగ్రహాన్ని జలదివాసం, దాన్యదివాసం చేపట్టి ఊరేగింపు గావించారు. రాజగోపురం నిర్మాణానికి సిపి నరసింమయ్యవెట్టి కుటుంబం లక్షరూపాయలు విరాళం అందించారు. కలసం గ్రామానికి చెందిన రైతు కుటుంబం మట్టా రమేష్ కుటుంబం ప్రతిష్ట చేయించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజారులు వేదపఠణంతో యాగాలు, అభిషేకాలు, కుంకుమార్చన, కళ్యాణం మహోత్సవం, మహామంగళహారతి పూజా కార్యక్రమాలు చేశారు. తుంగభద్ర తీరంలో వెలసిన ఈఆలయంలో ప్రతిష్ట సందర్భంగా మంత్రోచ్చరణలతో తీరం పులకించి పోయింది. ఆలయం ముందు వీరభద్రడికి ప్రీతిపదమైన నందికోళ్లు చూడముచ్చటగా ఆడించారు. ఆలయ పెద్దలు బలిజ బద్రన్న ఆద్వర్యంలో సన్మానకర్తలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం అశేషంగా తరలి వచ్చిన భక్తులు దేవతామూర్తలను దర్శించుకుని పూజలు చేశారు. కర్ణాటకకు చెందిన రాజేశ్వదరి అనే భక్తురాలు వీరభద్రస్వామికి వెండి కిరీటం చేయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ప్రతాప్ ఉఎరుకుందయ్య, ప్రతాప్ కృష్ణయ్య, ప్రతాప్ రంగయ్య, బలిజ కూలూరు వీరశేఖర్, బలిజ ఈరన్న, బలిజ వీరశేఖర్, వివిద గ్రామాలనుండి వచ్చిన దాతలు, భక్తులు పాల్గొన్నారు.



చూడముచ్చటగా నందికోళ్లు



విగ్రహ ప్రతిష్ట చేపడుతున్న దృశ్యం

## రీ సర్వేపై విచారణ చేయాలి



**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బొల్లవానిపల్లె గ్రామంలో రైతుల పొలాల్లో ప్రభుత్వం చేపట్టిన రీసర్వేపై విచారణ చేపట్టి సచివాలయ సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని బొల్లవానిపలెల గ్రామ ప్రజలు సోమ వారం తహసీల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ప్రజలు రంగారెడ్డి, శివ, బాల వర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ బొల్లవానిపల్లె గ్రామంలో 100మంది రైతులు రీసర్వేలో భూములు కోల్పోయి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్‌కు, పత్తికొండ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిడిపి నాయకులు

**బండి ఆత్మకూరురూరల్ , మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరు మండలంలోని లింగాపురం గ్రామంలో సోమవారం స్థానిక టిడిపి నాయకులు హేమ సుందర్ రెడ్డి,యువ నాయకుడు షఫీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. బి సి కాలనీ లో స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాలమేరకు టిడిపి పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. వంద రూపాయలతో చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో ఉన్న 2 లక్షల ప్రమాద బీమాను ప్రస్తుతం 5 లక్షల వరకు పెంచారన్నారు. టిడిపి సభ్యత్వం ద్వారా విద్య ,వైద్యం, ఉపాధి అవకాశాలు నేరుగా కార్యకర్తల కుటుంబాలకు అందుతాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం బీసీ కాలనీలో టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సద్దాం, రసూల్ బాషా తదితరులు పాల్గొన్నారు

## గుడికల్లు శ్రీ అల్లీపీర స్వామికి ప్రత్యేక పూజలు



వీరభద్ర గౌడ్ కు పూలమాల వేస్తున్న అల్లిపీరా స్వామి భక్తులు

**ఆలూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఆలూరు పట్టణంలో చెరువు సమీపంలో వెలసిన శ్రీగుడికల్లు అల్లీపీర స్వామికి ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు.సోమవారం ఆలూరు లో గుడికల్లు అల్లీపీర స్వామి దేవాలయ నిర్వాహకులు మరియు భక్తాదులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా హాజరై అల్లీపీర స్వామి వారి ఆశీస్సులు మరియు తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ప్రతి నెల పౌర్ణమికి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలె సాబ్, రామదుర్గం గౌస్, గురుస్వామి, షేక్షావలి, నరసన్న,మొలగవల్లి కిష్టప్ప, బందయ్య, నిలకంఠ, అరికెర రాజన్న, భక్తాదులు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌకదుకాణాల డీలర్ల కోసం దరఖాస్తు చేసుకోండి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో నిత్యావసర సరుకుల పంపిణీ దుఖాణాలకు డీలర్లు నియామకం కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డిఓ నాగజ్యోతి తెలిపారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో గల ఆత్మకూరు, బండిఆత్మకూరు, జూపాడుబంగ్లా, కొత్తపల్లి, మిడ్తూరు, నందికొట్కూరు, పగిడ్యాల, శ్రీశైలం, వెలుగోడు మండల పరిధిలో ఖాలీగా ఉన్న డీలర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత కలిగి అభ్యర్థులు డిసెంబర్ 16వ తేది నుంచి 23వ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను ఆర్డిఓ కార్యాలయానికి స్వయంగా లేదా పోస్టు ద్వారా 23వ తేది సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలన్నారు. వీటి వివరాల కోసం సంబంధిత తహశీల్దార్‌ను సంప్రదించాలని అన్నారు. అభ్యర్థుల ఇంటర్ పాస్ లేదా ఫెయిల్, వయస్సు 18 నుంచి 40 సంవత్సరాలు కలిగి 3పాస్ పోటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాతపరీక్ష 80 మార్కులకు ఉంటుందని, ఆదివారం ఆత్మకూరులో పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.

## టిడిపి కార్యకర్తలకు వైకుంఠం కుటుంబం అండగా ఉంటుంది



వైకుంఠం దంపతులను సన్మానిస్తున్న హొలగుంద టీడీపీ నాయకులు

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,నాయకులకు వైకుంఠం కుటుంబం అండగా ఉంటుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శివైకుంఠం ప్రసాద్ జ్యోతి లు తెలిపారు. సోమవారం ఆలూరులో తమ నివాసంలో హొలగుంద మండలానికి చెందిన టీడీపీ రాష్ట్ర నాయకులు చిన్న హ్యాట శేషగిరి,మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,హెబ్బటం విష్ణు రెడ్డి,తోక వెంకటేష్ వన్నూర్,మల్లి లు సాగునీటి సంఘం నాయకులతో కలిసి వైకుంఠం దంపతులను శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైసిపి పాలనలో వెనక్కి వెళ్లిన రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి గూగుల్,టాటా తదితర కంపెనీలను రాష్ట్రానికి తెచ్చారని మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో పలు మార్పులు తెచ్చారని అన్నారు. వచ్చే ఏడాదిలో మెగా డీఎస్సీ తో సహా పలు కంపెనీలలో యువతకు ఉద్యోగాలు అందించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం పార్టీ పరిస్థితులపై చర్చించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రహమాన్, నబి రసూల్, శీనప్ప, కాడప్ప, చంద్రమౌళి, నరసింహులు పాల్గొన్నారు.

## మనిషి జీవనశైలిపై అవగాహన పెంచుకోవాలి



డాక్టర్ తేజస్వినిని సన్మానిస్తున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో సోమవారం మనిషి జీవితం జీవిత శైలిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ హేమంత్‌రె డ్డిలు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ తేజస్విని పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారాల అమ్మకాలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించడం అనే విషయాన్ని తెలియజేశారు. నా ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి అన్యాయమైన స్థాయిగా పరిగణించబడతాయి కాబట్టి నా ఆరోగ్యకరమైన జీవనశైలి రుచిగా ఉంటుందని కాబట్టి మరొక అవకాశంగా కార్బొహైడ్రెట్లు ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన పెంపుడు జంతువులుతో గడపడం మానేసిన నేటి పిల్లలు టీవీలకు మొబైల్‌ఫోన్‌లను వాడడం ఎక్కువగా జరుగుతుందన్నార. హెల్తీ ఆహారం తీసుకుని హెల్తీగా ఉండాలన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మొలకలు కాని వెజిటేబుల్స్ కాని తీసుకోవడం వల్ల బాడీ హెల్తీగా ఉంటుందన్నార. ఒకరోజు ఫుడ్ తినకపోతే మనిషికి ఎక్కువగా నష్టం కలగపోవచ్చు కాని వాటి స్థానాన్ని అనారోగ్య పదార్థాల తినడం వల్ల శరీరం తన మెటబాలిజంను తగ్గిస్తుందన్నారు. అనంతరం డాక్టర్ తేజస్విని సన్మానించారు.

### శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో

## ఎంబిఏ విద్యార్థులకు అవగాహన సదస్సు




మాట్లాడుతున్న ఎంవి సుబ్రహ్మణ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎంబిఏ విభాగం ఆధ్వర్యంలో అడ్వాన్స్ ఎక్సెల్, పవర్ బి1పై ఒక వారం వర్క్‌షాప్‌ను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎంవి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈనెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రీషాప్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఈఓ నాగేంద్రబాబు రీసోర్స్‌పర్సన్‌గా వ్యవహరిస్తు న్నారన్నారు. విభాగాధిపతి నీరజారాణి మాట్లాడుతూ రీషాప్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో ఎంఓయు కలిగి ఉన్నామని ఎంఓయుకు అను బంధంగా ఈవర్క్‌షాప్ నిర్వహించబడిందన్నారు. 80మందికి పైగా విద్యార్థులకు విద్యాప్రమాణాలు చాలా ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. నేడు సాంకేతికత చాలా తీవ్రంగా అప్ గ్రేడ్ చేయబడిందన్నారు. ఆధునిక ప్రపంచాన్ని ఎదుర్కొవడానికి విద్యార్థులు సాంకేతికతను నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలి అని పేర్కొ న్నారు. రిసోర్స్‌పర్సన్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్‌కు హాజరుకావడం ద్వారా విద్యార్థులు డేటాను క్రమబద్ధీకరించడం ఫిల్టర్ చేయడం సులభతరం చేసే అనేక విధులు, సూత్రాలు, సాధనాలను అనే విషయాలతో పాటు పవర్ బి1 గురించి తెలుసుకోవచ్చున్నారు.



హాజరైన విద్యార్థినీ, విద్యార్థులు

సూర్య
మంగళవారం | 17 డిసెంబరు 2024

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన అనీష్ రుద్ర**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించబడిన రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు మరియు ప్రోత్సాహక పత్రాలు సాధించారు. ఈ పోటీలలో ఐదవతరగతి చదువుతున్నఅనీష్‌రుద్ర జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. అలాగే నాలుగవ తరగతి చదువుతున్న జావీద్ హుస్సేన్ మరియు ఒకటవ తరగతి చదువుతున్న నిదిల్ సరోజ్ మొదటి పది స్థానాల్లో చోటు దక్కించుకున్నారు. అలాగే లయన్స్ క్లబ్ వారిచే నిర్వహించబడిన చదరంగం పోటీలలో 9వ తరగతి చదువుతున్న నిఖిల్ రెండవ స్థానం దక్కించుకున్నాడు. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో వివిధ తరగతులు చదువుతున్న సుస్వర, కార్తికేయ, వసంత్, నిర్వాన్, నిధిన్ బహుమతులు మరియు ప్రోత్సాహక పత్రాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, కోఆర్డినేటర్స్, ఏవో మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## వలసలు వెళ్లే వారి పిల్లల కోసం సీజనల్ హాస్టళ్లు



సీజనల్ హాస్టల్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో వలసలు వెళేల కూలీల వారి పిల్లల కోసం ప్రభుత్వం గ్రామాల్లో సీజనల్ హాస్టల్‌ను ఏర్పాటు చేసింనది ఎంఈవో రామవెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం కోతికొండ, చెన్నంపల్లి, పగిడిరాయి, ఎర్రగుడి, జొన్నగిరి గ్రామాల్లో ఎంఈవో సీజనల్ హాస్టల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తే వారి పిల్లల చదువుతు దెబ్బతినకూడదన్న ఉద్ధేశ్యంతో ప్రభుత్వం ఈ హాస్టల్స్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని కూలీలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు, టీడీపీ నాయకుడు ఎద్దులదొడ్డి శ్రీనివాసులుగౌడ్, ప్రతాప్‌యాదవ్ పాల్గొన్నారు.

## నాలుగు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

(మొదటి పేజి తరువాయి)

నందవరం మండలం కనకవీడు గ్రామం, ఆదోని మండలం పెద్దహరివనం, పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని దేవనకొండ మండలం మాచాపురం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. సోమవారం 196 అర్జీలు వచ్చాయి. ఇందులో అసైన్మెంట్ ప్రభుత్వ భూములకు సంబంధించినవి 4, నిషిద్ధ భూముల జాబితా నుండి తమ భూములు తొలగించాలనే ఫిర్యాదులు 2, ఆర్‌ఓఆర్ కేసులకు సంబంధించి 133, దారి సమస్యలకు సంబంధించి 2 ఇతరములు 55 ఉన్నట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించిన 6 వ తేదీన 730 అర్జీలు , 9 వ తేదీన 227 అర్జీలు, 10 వ తేదీన 709 అర్జీలు, 11 వ తేదీన 724 అర్జీలు,12 వ తేదీన 704 అర్జీలు, 13 వ తేదీన 449 అర్జీలు. 16 తేది. 196 అర్జీలు వచ్చినట్లు అధికారులు చెప్పారు.

## పంట కాల్వల అభివృద్ధికి కృషి చేయండి



బి.సి రాజారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** పంట కాల్వల అభివృద్ధికి కృషి చేయాలని సాగునీటి సంఘాల అద్యక్షులు మెంబర్లకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి సూచించారు. సాగునీటి సంఘాలకు సంబంధించి ఏకగ్రీవంగా ఎన్నికైన అద్యక్షులు, ఉపాద్యక్షులు మెంబర్లు మర్యాదపూర్వకంగా బి.సి రాజారెడ్డిని కలిశారు. దద్దనాల ప్రాజెక్టు ఛైర్మెన్ లక్ష్మిదేవి, వైస్ ఛైర్మెన్ రామిరెడ్డి, మెంబర్లు మరియు బిజినవేముల సాగునీటి సంఘం అద్యక్షుడు అవుకు రాధాక్రిష్ణమూర్తి, ఉపాద్యక్షులు తిమ్మరాజు, జోళదరాసి సంఘం ఛైర్మెన్ ఎన్. సుధాకర్, వైస్ ఛైర్మెన్ మేకల బాల పుల్లయ్య, ఇల్లూరు కొత్తపేట సాగునీటి సంఘం అద్యక్షులు , మెంబర్లు బి.సి రాజారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగునీటి సంఘాల అద్యక్షులు, ఉపాద్యక్షులు మెంబర్లకు అభినందనలు తెలిపి ఆయా గ్రామాల్లో రైతులకు అనుసంధాన కర్తలుగా ఉంటూ పంట కాల్వలు అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

## పూల బొకేలు పూల దండలు వద్దు



**బనగానపల్లెమేజర్,న్యూస్:** తనను కలవడానికి వచ్చే వారు పూలబొకెలు , పూల దండలు, షాల్వలు తీసుకురావద్దని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ తెలిపారు. సోమవారంనాడు వారు మాట్లాడుతూ తనను కలవడానికి వచ్చే వారు ఇకపై పూలబొకేలు, పూల దండుల షాల్వలు తీసుకురావద్దని వాటికి బదులుగా మొక్కలు, కుండీలు, నోట్ పుస్తకాలు మాత్రమే తీసుకురావాలని బి.సి ఇందిరమ్మ తెలిపారు.

## భూమా శోభా నాగిరెడ్డికి నివాళులర్పించిన మంచు మనోజ్, మౌనిక దంపతులు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** దివంగత నేత భూమ శోభా నాగిరెడ్డి 56వ జయంతి వేడుకలను పురస్కరించుకొని సోమవారం సినిమా హీరో మంచు మనోజ్, భూమా మౌనిక దంపతులు ఆళ్లగడ్డకు వచ్చారు. ఈ సందర్భంగా శోభా ఘాట్ లో ఉన్న ఆమె సమాధి వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. సినీ నటుడు మంచు మనోజ్ రాకతో మంచు మనోజ్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. సిఐ చిరంజీవి ఆధ్వర్యంలో పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు.

## విజయ డైరీ లో జరిగే అవినీతి బయటపడేందుకే పాల సొసైటీకి ఎన్నికయ్యాను.. భూమా



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** నంద్యాల విజయ డైరీలో జరిగే అవినీతిని బయట పెట్టేందుకే చాగలమర్రి మండలం చక్రవర్తుల పల్లె గ్రామంలో విజయపాల డైరీ ప్రెసిడెంట్‌కు నామినేషన్ వేసి ఎన్నిక అయ్యానని ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అన్నారు. సోమవారం చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామ మధిర గ్రామంలోని చక్రవర్తుల పల్లె విజయ డైరీ పాల సహకార సంఘం చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమావేశంలో భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుండి విజయ డైరీ ప్రెసిడెంట్‌గా ఉండడం జరిగింది మళ్లీ ఈరోజు ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ వేయడం జరిగింది. విజయ డైరీలో జరుగుతున్నా అవినీతిని బయట పెట్టేందుకే నేను విజయ డైరీ బోర్డులోకి వెళ్లి వెళ్లడం జరిగింది. తర్వాత కచ్చితంగా అన్ని బయట పెడతానని రైతులకు ఇప్పుడు వచ్చే లాభాల కంటే అధిక లాభాలు చూపించి రాష్ట్రంలోనే భూమా నాగిరెడ్డి పేరు నిలబెడతానని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, తెలుగుదేశంపార్టీ ఈనాటి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎమ్మెస్‌అన్సర్ భాష, ముత్యాలపాడు పాల సొసైటీ చైర్మన్ ఇండ్ల రమణారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు జమాల్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు శెజ్ఞారెడ్డి,సాగునీటి సంఘం అధ్యక్షులు ఉండ్రా గోపాల్ ,ఇండ్ల గోపాల్‌రెడ్డి, ఏమి రెడ్డి సంజీవరెడ్డి, గురు శేఖర్ రెడ్డి, జెట్టి నాగరాజు,యామా రమణారెడ్డి టిఎన్‌ఎల్ పుల్లయ్య, కొలిమి హుస్సేన్ వల్లి, మౌలాలి, మండల ప్రధాన కార్యదర్శి హనీఫ్ పాల్గొన్నారు.

## గోనెగండ్ల సెక్షన్‌ఎల్లెల్సీ కాలువకు తగ్గిన నీటి మట్టం



గోనెగండ్ల సెక్షన్ ఎల్లెల్సీ కాలువలో తగ్గిన నీరు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** తుంగభద్రడ్యాం నుంచి ఎల్లెల్సీ కాలువకు విడుదల అయ్యే నీరు గత రెండు రోజులుగా తగ్గించి, కర్ణాటక ప్రాంతంలో రైతుల వరి కోతలు పూర్తి చేసుకొని మరో సాగు చేసుకునేంద ఇకుగాను నీటి వాడుకుంటున్నసమాచారం దీంతో ఆంధ్రకు వచ్చే నీటి మట్టం తగ్గినట్లు తెలుస్తుంది. అయితే ఆదోని, ఎమ్మిగనూరు నుంచి గోనెగండ్ల సెక్షన్కు గత రెండు రోజుల క్రితం 175 క్యూసెక్కులు విడుదల కాగ రెండు రోజుల నుంచి కేవలం 135 క్యూసెక్కులు మాత్రమే విడుదల అవుతున్నాయి. దీంతో గోనెగండ్ల సెక్షన్ ఇరిగేషన్ అధికారులు కోడువ మావారు కు 100 క్యూసెక్కులు విడుదల చేసి మిగిలిన 35 క్యూసెక్కులను గోనెగండ్ల సెక్షన్లోని పంటకాలువలకు, తాగునీటి పథకాలకు విడుదల చేసుకుంటున్నారు. నీటి మట్టం పడిపోవడంతో గాజులదిన్నె ప్రాజెక్టుకు ఎల్లెల్సీ నీటిని మళ్లించే ఇరిగేషన్ అధికారులు నిలుపి వేశారు. దీంతో గాజులదిన్నె ప్రాజెక్టులో ప్రస్తుతం 2.2 టీఎంసీలనీరు మాత్రమే ఉంది. ఎల్లెల్సీనీరు జీడీపీలో నిలువ ఉంచితేనే వచ్చే వేసవి లో తాగునీటి పథకాలను నీరు అందుతుంది. లేకపోతే వచ్చే వేసవిలో గాజులదిన్నె ప్రాజెక్టు కింద ఉన్న బండగట్టు, డోన్, క్రిష్ణగిరి, కోడుమూరు, కర్నూలు, గూడురు, బెళగల్ ప్రాంతాల నీటి పథకాలకు ఇబ్బందులు తప్పవు. గాజులదిన్నె ప్రాజెక్టు కింద ఈ ఏడాది 14000 ఎకరాలు సాగు అవుంది. ప్రాజెక్టలో ఉన్న నీరు వంట పొలాలకు సరిపోతే ఇక తాగునీటి పథకాలకు ఇబ్బందులు తప్పవని పరిశీలకులు భావిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు వేగవంతం

**ఎంబీ చర్చి వద్ద సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బీవీ**




నూతన సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బివి.జయ నాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, గత వైసీపీ ప్రభుత్వంది డబ్లికేట్‌నాడు-నేడు పనులు అని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి అన్నారు. గత కొన్నేళ్లుగా ఎంబీ చర్చి దగ్గర నుండి కలుగట్ల వెళ్లే రహదారి గుంతలమయంగా మారిన రోడ్డుకు ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం వచ్చిన 6నెలలలోపు సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. సోమవారం ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరరెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జి రేఖగౌడ్‌ల చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ.. వైసీపీ మాదిరిగా డబ్లికేట్ నాడు-నేడు కాదు..అభివృద్ధి అంటే చేసి చూపించే కూటమి ప్రభుత్వం అన్నారు. గత ఐదేళ్లు పాలన.. కూటమి ప్రభుత్వం 6 నెలల పాలన ఎలా ఉందో ప్రజలకు స్పష్టంగా అర్థం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, స్టోర్స్ చైర్మన్ గట్టు అల్తాఫ్, కౌన్సిలర్లు రాందాస్ గౌడ్, ఇషాక్, అమానుల్లా, ఇషాక్, టీడీపీ నాయకులు కటారి రాజేంద్ర, రంగస్వామి గౌడ్, కలీముల్లా, కేఎండి ఫారూక్, తురేగల్ నజీర్ అహమ్మద్, సుందర్ రాజు, అంబెద్కర్, షాలేం, అంజి, జయన్న, మన్సూర్ బాషా, ధర్మపురం గోపాల్, జగదీష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు గొడవ విషయంలో రామకృష్ణఆచారికి సంబంధం లేదు

**రామళ్ళకోట గ్రామ ఎస్సి కాలనీ ప్రజలు**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** గత నాలుగు రోజుల క్రితం మండల పరిధిలోని రామళ్ళకోట గ్రామంలో సిసి రోడ్డు నిర్మించిన సంగతి పాఠకులకు విధితమే. అయితే ఎస్సి కాలనీకి చెందిన పిల్లలు ఆ సిసి రోడ్డుపై వస్తుండడంతో అక్కడే ఉన్న కొంతమంది యువకులు ఎస్సీ కాలనీకి చెందిన పిల్లలపై దాడి చేయడం జరిగిందని, అక్కడి కాలనీ వాసులు సోమవారం పేర్కొన్నారు. సంఘటన స్థలానికి స్థానికులం అక్కడకు చేరుకోవడంతో దుర్భాషలాడటం జరిగిందని, ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళడంతో పోలీసులు మాకు రక్షణగా నిలవడం జరిగిందని కాలనీవాసులు పేర్కొన్నారు. శశికళాదరప్పా ఆయన అనుచరవర్గం నుండి మాకు ప్రాణహాని ఉందని, ఆయనకు సంబందించిన కళ్ళం దొడ్డిలో నాటుసారా వ్యాపారం చేయించడం జరుగుతుందని, ఈ విషయంపై పోలీసులు దృష్టిసారించి, కఠినచర్యలు తీసుకోవాలని, సిసి రోడ్డు గొడవకు రామకృష్ణఆచారికి ఎటువంటి సంబందంలేదని ఎస్సికాలనీవాసులు పేర్కొన్నారు.



# అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైన శ్రీ శాంతినికేతన్ స్కూలు విద్యార్థి

**శ్రీ శాంతినికేతన్ స్కూలు విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని ముందస్తుగా శ్రీశాంతినికేతన్ విద్యాసంస్థలలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం ఇటీవల అనంతపురం జిల్లాకదిరి తాలూకా ఒడిసిగ్రామంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జంప్ రోప్ పోటీల యందు అతి ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ శాంతినికేతన్ విద్యార్థులను అభినందించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాబడిన ఈ జట్టు భవిష్యత్తులో జైపూర్‌లో జరగబోవు పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. అంతే కాకుండా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థలకు చెందిన మరో విద్యార్థి ఆర్. రిషిక్ నగేష్ అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థలచైర్మెన్ సుధాకర్‌మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై తమపాఠశాలకు, నంద్యాల జిల్లాకు మాత్రమే కాకుండా ఆంధ్ర రాష్ట్రానికే వన్నె తేవడం తమకు ఎంతో గర్వ కారణమన్నారు. ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థుల అసాధారణ ప్రతిభ వారిని జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించేలా చేసిందన్నారు. ఇలాంటి విజయాలు విద్యార్థుల భవిష్యత్తు ఉద్యోగ కల్పనకు ఎంతగానో తోడ్పడుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, స్కూల్ చైర్మెన్ సుధాకర్

# ప్రజలకు అభివృద్ధి చేసే దమ్ము కావాలి గాని మీసాలతో పనేంటి..!




మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** "సీఎం చంద్రబాబు సారధ్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గమంతా రోడ్లు వేసింది, ఇంటింటికీ త్రాగునీరు ఇచ్చింది అదేవిధంగా ఎమ్మిగనూరు ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాల కోసం టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేసింది అలాగే గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు నిధులు తెచ్చిపెట్టింది చివరికి మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సొంత గ్రామమైన కడిమెట్ల గ్రామానికి త్రాగడానికి నీళ్లు ఇచ్చేది కూడా మీసాలు, గడ్డాలులేని ఈ బీవీ జయనాగేశ్వరరెడ్డినే. ఎమ్మిగనూరు ప్రజలకు అభివృద్ధి చేసే దమ్ము కావాలి గాని మీసాలు గడ్డాలతో పనేంటి.." అంటూ మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డిపై ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి ఓ రేంజ్‌లో విరుచుకుపడ్డారు. 'మీసాలులేని ఎమ్మెల్యే' అంటూ వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి స్ట్రాంగ్ రిప్లే ఇచ్చారు. సోమవారం స్థానిక సోమప్ప సర్కిల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ఐదుసార్లు ఎమ్మెల్యే, మంత్రిగా గెలిచిన నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డికి కూడా మీసాలులేవు అలాగే తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జయనాగేశ్వర రెడ్డికి కూడా మీసాలులేవు. మరి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డికి కూడా మీసాలు లేవు కదా అంటూ ఎద్దేవా చేశారు. కేవలం మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి తన ఉనికిని కాపాడుకునేందుకు కాలువ సమస్యలు తెచ్చిపెట్టి డ్రామాలు మొదలు పెట్టారని బీవీ మండిపడ్డారు. ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన సీఐని మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డి ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడి అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఘటనలో మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డి సీఐని ఇష్టం వచ్చినట్లు ముందుగా మాట్లాడిన వీడియోలు రికార్డ్ చేయకుండా కావాలనే తనపై సీఐ మాట్లాడిన వీడియోలు మాత్రమే లీక్ చేసి పోలీసులు దౌర్జన్యం చేసినట్లుగా వైసిపి వాళ్ళు చిత్రీకరించడం పట్ల ఎమ్మెల్యే బీవీ అసహనం వ్యక్తం చేశారు. నా తండ్రి బీవీ మోహన్ రెడ్డి పేదలకు ఇచ్చిన శివన్న నగర్ పట్టాల విషయంలో ఆనాడు కోర్టు నుంచి తాను ఆర్డర్ తీసుకొస్తే అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న ఇదే కేశవరెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకుని పేదల గుడిసెలను ధ్వంసం చేయించినప్పుడు మాత్రం అప్పుడేమో పోలీసులు మంచివారయ్యారా? ఇప్పుడేమో ఇదే పోలీసులు మీకు చెడ్డవాళ్ళుగా కనిపిస్తున్నారా అంటూ ఎర్రకోట చెన్నకేశవరెడ్డిని బీవీ నిలదీశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 168సాగునీటి సంఘాలఎన్నికలు జరుగుతుంటే కేవలం పార్లపల్లి గ్రామానికి వెళ్లిఅడ్డుపడటం ఏంటని ప్రశ్నించారు. మీ సొంత లబ్ధి కోసమే తాపత్రం పడుతున్నారే తప్ప, రైతులు ప్రజలకోసం ఏమాత్రం కాదని స్పష్టంగాప్రజలకు అర్థమైందన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి వెయ్యని రోడ్లను కూడా రోడ్లు వేసి చూపిస్తున్నది ఈ మీసాలులేని జయ నాగేశ్వరరెడ్డినే.. గురు రాఘవేంద్ర ప్రాజెక్టులో దొంగలు మోటార్లు ఎత్తుకెళ్ళితే కొత్త వాటి కోసం కోటి రూపాయలు నిధులు మంజూరు చేయించింది ఈ మీసాలులేని జయనాగేశ్వరరెడ్డినే.. 24 గంటల పాటు పట్టణానికి తాగునీరు అందించే ప్రాజెక్టును రూ.146కోట్లు మంజూరు చేయించింది ఈమీసాలులేని ఎమ్మెల్యేనేనని,ఎమ్మిగనూరు- కోడుమూరుకు రోడ్డుకు నిధులు తీసుకొచ్చింది కూడా మీసాలు లేని ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి అన్న సంగతిని గుర్తు పెట్టుకోవాలంటూ బీవీ స్పష్టం చేశారు. అభివృద్ధిలో పోటీపడాలన్నారు. మీసంలేని వారిని ఎమ్మెల్యేగా గెలిపించింది ఎమ్మిగనూరు ప్రజలే అన్న సంగతిని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. గత 42 సంవత్సరాల నుండి నేటి వరకు మీ సొంత పొలాలకు మీరే అధ్యక్షులుగా ఉన్నారు. మాజీ సీఎం జగన్ ఈ ఎన్నికలు బహిష్కరణ అని చెబుతారు, ఇక్కడేమో మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డి పోరాటం చేస్తున్నారు, ఇంతకు మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డి వైసీపీ పార్టీలో ఉన్నారా? లేక ఇండిపెండెంట్ గా కొనసాగుతున్నారా? అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి బుట్టా రేణుక కూడా ఈ ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు తెలిపారని ఆయన గుర్తు చేశారు. మీ వైసీపీ ప్రభుత్వ హయాంలో చెన్నకేశవరెడ్డి ఆర్డీఎస్ ప్రాజెక్టు నాశనం అవుతుంటే అప్పుడు బంద్ చేయలేదు.. టెక్స్ టైల్ పార్కు తీసుకురావడానికి ధర్నాలు బంద్ లు చేయలేదుగానీ కేవలం మీ రాజకీయ లబ్ధికోసం బంద్‌చేస్తామని డ్రామాలుఆడటం ఎంతవరకు సమంజసమన్నారు. కేవలం అభివృద్ధిని చేసి చూపించామే తప్ప, కక్ష సాధింపులకు బీవీ కుటుంబం ఏనాడూ పాల్పడలేదని ఎమ్మెల్యే బీవీ స్పష్టం చేశారు. వైసీపీ నేతలు, నాయకులు చేసిన అవినీతి చిట్టా త్వరలోనే బయట పెడతామని హెచ్చరించారు. గత వైసీపీ పాలనలో కేవలం ఎర్రకోట కుటుంబ సభ్యులు మాత్రమే పదవులు అనుభవించారని, బీవీ కుటుంబం అన్ని వర్గాలకు పదవులు ఇచ్చి రాజకీయంగా ఆదరించినట్లు చెప్పారు. గత ఐదేళ్లుగా వైసీపీ నాయకుల బెదిరింపులకు బెదరకుండా పోరాటం చేసిన దమ్ము బీవీ జయనాగేశ్వరరెడ్డికి అదే విధంగా టిడిపినాయకులు కార్యకర్తలకు టన్నులకొద్దీ ఉందన్నారు. ముందుగా టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బస్టాండ్ నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీగా వచ్చి ఎమ్మెల్యే బీవీ పద్మశ్రీ మాచాని సోమప్ప విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కౌన్సిలర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత నేత భూమా శోభనాగిరెడ్డి జయంతి వేడుకలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** దివంగత నేత భూమా శోభనాగిరెడ్డి 56వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. శోభ ఘాట్ లో ఉన్న శోభానాగిరెడ్డి సమాధి వద్ద వారసులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులు, తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డిలు శోభ నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శోభా నాగిరెడ్డి జయంతిని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ టోర్నమెంట్లో విజేతలకు తెదేపా యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి అందజేశారు. శోభనాగిరెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆమె సమాధి వద్ద మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.



నివాళులు అర్పిస్తున్న భూమా అఖిలప్రియ

# చక్రవర్తులపల్లె పాల సొసైటీకి ఏకగ్రీవ ఎన్నిక



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రిలోని చక్రవర్తులపల్లె పాల సొసైటీకి ఏకగ్రీవంగా భూమా జగత్ విఖ్యాతరెడ్డి సోమవారం ఎన్నుకోవడం జరిగింది. చక్రవర్తుల పల్లె గ్రామంలో మొత్తం 24 మంది చక్రవర్తుల పల్లె విజయ పరస్పర సహకార పాల సొసైటీ సభ్యులు ఉన్నారు. ఇందులో భూమాజగద్విఖ్యాతరెడ్డి యామ ప్రతాపరెడ్డిలు డైరెక్టర్లుగా నామినేషన్లను ఎన్నికల అధికారి మైదుకూరు విజయ డైరీ మేనేజర్ చెంద్రాయుడు పత్రాల అందజేశారు. పోటీకి ఎవరు రాకపోవడంతో మీరు ఎన్నిక ఏకగ్రీవమైంది డైరెక్టర్లు చక్రవర్తుల పల్లె పరస్పర సహకార పాల ఉత్పత్తి సంఘానికి ప్రెసిడెంట్ గా భూమా జగద్విఖ్యాత రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై రమేష్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల్లో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎస్ ఆన్సర్ భాష ముత్యాలపాడు పాలసొసైటీ చైర్మన్ ఇండ్ల రమణారెడ్డి, గురు శేఖర్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు, జమాల్ రెడ్డి, ఏమి రెడ్డి సంజీవరెడ్డి, నరసింహారెడ్డి, యామ రమణారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి కొలిమి హుస్సేన్ వలి గ్రామ నాయకులు బ్రహ్మానంద రెడ్డి తదితరులు ఉన్నారు.

# హ్యాండ్‌బాల్ విజేతలకు అభినందన

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన 10వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ పోటీల్లో కర్నూలు జిల్లా జట్టు విజేతగా నిలిచిందని కర్నూలు జిల్లా సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్రరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి భూపతిరావు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కర్నూలు జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో విజేతగా నిలవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్‌బాల్ శిక్షకుడు ప్రభాకర్, డీఎస్సీ శిక్షకుడు శేషఫణి పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆరు దరఖాస్తులు



**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా తహశీల్దార్ ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించారు, ఈ కార్యక్రమానికి మొత్తం ఆరు దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ తెలిపారు. రీసర్వేలో దొర్లిన తప్పుల గురించి దరఖాస్తులు వచ్చాయని వీటిని నాణ్యతతో ప్రజలు పరిష్కారిస్తామని తహశీల్దార్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. మండల తహశీల్దార్ శ్రీనివాస రెడ్డి, రీ సర్వేడిటి. వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ నాగభూషణం, మండల వ్యవసాయాధికారి మల్లేష్ కుమార్, విద్యుత్ ఏఈ. తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి - ఎంపిడిఒ కె. సావిత్రి

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** ఈ నెల 17.12.2024వ తేదీ నుండి 20.12.2024వ తేదీ వరకు మరియు 26.12.2024 నుండి 28.12.2024 వరకు నిర్వహించే ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కె. సావిత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 17న దొర్నిపాడు, 18న దొర్నిపాడు 1, 19న దొర్నిపాడు 2, 20న దొర్నిపాడు 2, 26న బుర్రారెడ్డిపల్లె, 27న చాకరాజువేముల, 28న చాకరాజువేముల ఆయా గ్రామాలలోని గ్రామ సచివాలయల యందు ఆధార్ క్యాంపులు నిర్వహించబడతాయని ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఈ ఆధార్ క్యాంపులు ఉదయం 9:30 నిముషాల నుండి సాయంత్రం 5:30నిముషాల వరకు నిర్వహించబడతాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె. సావిత్రి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు

**- సీపీఎం పార్టీ నూతన మండల కార్యదర్శిగా వెంకటేశ్వరరెడ్డి**

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** రైతులు కోసం ప్రజా సమస్యల పరిష్కారానికై సమరశీల పోరాటాలు చేస్తామని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌసుదేశాయ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఈశ్వర్ రెడ్డి భవన్ నందు సీపీఎం మూడవ మండల మహాసభలు గోపాల్ సురేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ సీపీఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ, వాటిని అధికారులు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ఆసరాగా ఉన్న హంద్రీనీవా ప్రధాన కాల్వ వెంట పంట కాల్వ నిర్మాణాలు పూర్తి చేసే వరకు ఉద్యమిస్తామన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని కోరారు. చార్జీల పేరుతో విద్యుత్ బిల్లును పెంచి పేద మధ్య తరగతి ప్రజలపై భారం మోపిందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పత్తికొండ మండల కార్యదర్శిగా చక్రాల వెంకటేశ్వరరెడ్డి, సభ్యులుగా దస్తగిరి, గోపాల్, సురేంద్ర, గంగన్న, రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఘనంగా ఎస్.డి.ఆర్ వరల్డ్ స్కూల్ 10వ వార్షికోత్సవ వేడుకలు


**మంత్రి ఫరూక్, సినీ నటుడు బ్రహ్మానందం హాజరు**





**నంద్యాలటౌన్, మేజర్‌న్యూస్:** పట్టణ శివారు లోని వెంకటేశ్వర పురం వద్ద ఉన్న ఎస్.డి.ఆర్.వరల్డ్ స్కూల్ 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి ఫరూక్, సినీ నటుడు బ్రహ్మానందం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సును ఎన్నుకొని అందులో ప్రతిభ కనబరచాలన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో 800 మంది విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని,పదివేల మందికి పైగా తల్లిదండ్రులు పాల్గొనడం జరిగిందని,ఇంతటి అద్భుతమైన కార్యక్రమమునకు వచ్చినందుకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. చిన్నవయసు లో స్కూల్,కళాశాల స్థాపించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న విద్యార్థులను,కళాశాల ఛైర్మెన్ కొండా రెడ్డిని అభినందించారు. సినీనటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు ఎవరూ కూడా తమ పిల్లల మీద మానసికమైన ఒత్తిడి కి గురి చేయవద్దని అన్నారు.విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి తల్లితండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకొనిరావాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ ఎస్.వెంకట రామి రెడ్డి, మైన్స్ ఓనర్ శనివారపు దస్తగిరిరెడ్డి, జమ్మలమడుగు టీడీపీ నాయకుడు భూపేశ్‌రెడ్డి, గుండం శేషిరెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాస వ్రత మహోత్సవాలు ప్రారంభం



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు ఘనంగా ప్రారంభయ్యాయి.శ్రీ భరతమాత దేవాయలంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో జనవరి 13వతేదీ వరకు వేదపండితుల సమక్షలలో శాస్త్రబద్ధంగా, సంప్రదాయబద్ధంగా జరుగుతాయని కర్నూలు విష్ణు సహస్ర నామ సత్సంగం అధ్యక్షుడు, ఆలయ కమిటీ కోశాధికారి మల్లెల పెద్దపుల్లారెడ్డి తెలిపారు. ఆలయంలో స్వామి వారికి తిరుప్పావడ యాగం, పుష్పయాగం, దీపోత్సవం, వైకుంఠ ఏకాదశి, కూడార్తైసేవ, రేపల్లె వేడుకలు, తిరుమంజనసేవ, శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగు తుందన్నారు. గత మూడు దశాబ్దా లుగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటు న్నట్లు తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

విద్యుత్ పొదుపుపై

# ప్రజలకు అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వాడకం, పొదుపుపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఈ నెల 14నుంచి 20తేదీ వరకు జాతీయ ఇంధన పొదుప వారోత్సవాల సందర్భంగా అందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజురోజుకు విద్యుత్ వాడకం అధికమవుతున్న నేపథ్యంలో విద్యుత్ వృధా కాకుండా ఆదా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించుకునేలా విద్యుత్ వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ బి.నవ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, డీఆర్‌వో వెంకటనారాయణమ్మ, ఏపీఎస్‌సీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో 55 గదుల నిర్మాణానికి సర్వే



మహానంది క్షేత్రంలో సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థమై 55 గదుల నిర్మాణం చేపట్టుతున్నట్లు ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం సాయంకాలం ఈ నిర్మాణానికి గాను కర్నూలు డీఈ శ్రీనివాసప్రసాద్, క్లస్టర్ ఇంజనీర్ మహానంది క్షేత్రంలో సర్వే నిర్వహించారు. త్వరలోనే నిర్మాణాన్ని ప్రారంభిస్తామని పేర్కొన్నారు. వీరి వెంట ఏఈ రవికుమార్‌రెడ్డి, ఏఈవో మధు, తదితరులు పాల్గొన్నారు.

# మరకత లింగేశ్వరస్వామికి అన్నాభిషేకం

**మహానంది, మేజర్‌న్యూస్ :** పరమేశ్వరుడి జన్మనక్షత్రమైన ఆర్ద్రానక్షత్రం రోజున శ్రీ మరకత లింగేశ్వర స్వామికి అన్నాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం అర్చకులు, పండితుల వేదమంత్రాలతో ఆలయ నిర్వాహకులు కనుమర్రపూడి మస్తాన్‌రావుచే తెల్లవారు జామున స్వామివారికి పంచామృత, ఏకవార రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నాభిషేక కార్యక్రమాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకారాలు చేసి వివిధ రకాల పూజలు, హారతులు, దూపదీప నైవేద్యాలు ఇచ్చారు. ప్రత్యేక అలంకారాలతో భక్తులకు దర్శనం కల్పించారు. స్వామివారికి అభిషేకించిన అన్నంను భక్తలకు ప్రసాదంగా వితరణ చేశారు.



మరకత లింగేశ్వరుడికి అన్నాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం



వర్షం నీటితో ఉన్న నారపురెడ్డి చెంచు గూడెం చెరువు

# ప్రత్యేక సర్వేలతో చిగురిస్తున్న ఆశలు

- తమ బతుకుదెరువుపై గంపెడాశలతో గిరిజన పుత్రులు
- ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములు సాగులోకి వస్తేనే గిరిజనుల అభివృద్ధి
- చెంచుల ఇళ్ల నిర్మాణాలకు కలెక్టర్ చొరవ చూపాలి

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటుతున్నా అడవి బిడ్డలు గా పుట్టిన వారి బతుకుల్లో ఎటువంటి మార్పు లేదు, అభివృద్ధి అంతకన్నా లేదు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా, అధికారులు వస్తూ పోతున్న గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపలేకపోతున్నారు. ఇప్పటికీ జ పలు మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. కిలో మీటర్ల మేర కాలినడకన వెళ్లడం ,ఎండ వాన అనే తేడా లేకుండా ఉన్నదాంట్లో జీవితం వెళ్లగొట్టి ఆ స్వచ్ఛ ప్రకృతిలో కలిసి పోవడం అలవాటుగా మారింది. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 14 మండలాల పరిధిలో 42 చెంచు గూడెలు 8614 మంది గిరిజ నులు జీవిస్తున్నారు. ప్రాంతాలు మండ లాలు నియోజకవర్గాలు వేరైనా వారందరి దీ ఒకే రకమైన వేదన బతుకులే కావడం, వారి బ్రతుకులలో మార్పులు లేకపోవడం గమనార్హం. తరాలు, ప్రభుత్వాలు, మారు తున్నా గిరిజన ప్రాంతాలు మాత్రం అభి వృద్ధికి నోచుకోవడం లేదు. వారి ఆర్థికాభి వృద్ధే లక్ష్యంగా చట్టాలు రూపొందించినా నిరక్షరాస్యత, అవగాహన లోపంతో అవి సక్రమంగా అమలు కావడం లేదు కానీ ఇటీవల నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా సర్వే చెప్పడంతో తమ బ్రతుకులు మరాబోతున్నాయి అని గంపేడశాలలో అడవి బిడ్డలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారులు మరియు సచివాలయ సిబ్బందితో జిల్లా వ్యాప్తంగా గిరిజనుల సమస్యలపై కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో తమ గూడెంలు అభివృద్ధికి దగ్గర అవుతాయని ఆశలో గిరిపుత్రులు భావిస్తున్నారు. గిరిజనుల జీవనా ధారమైన వ్యవ సాయంతో పాటు, గృహ, విద్య, మరుగుదొడ్లు ఏర్పాటు సమస్యలు సమస్యలుగానే మిగిలాయి. గిరిజన ప్రాంతంలో వ్యవసా య, ఉద్యాన పంటలకు ఎంతో అనుకూల మైనప్పటికీ, కేవలం ప్రభుత్వాల ప్రోత్సా హం లేని కారణంగా ఊహించిన స్థాయి లో వ్యవసాయం అభివృద్ధి చెందడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇక స్వయం ఉపాధి, చిన్నతరహా పరిశ్రమల గురించి మన్యంలో మాట్లాడు కోవడానికే అవకాశం లేని పరిస్థితి. గిరిజనుల జీవితాల్లో ఆశించిన స్థాయిలో వెలుగులు లేదనేది పలువురి వాదన.



గిరిజనుల సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

**ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాలి**

ఇప్పటికే ఉపాధి హామీ పథకం ద్వారా పనులకు వెళ్తున్న కూలీలు సకాలంలో అందడం లేదని గిరిజనుల వాదన. ఫారెస్ట్ భూములకు లోన్లు మంజూరుతో పాటు అడవిలో దొరికే షర్బత్ మొక్కలు తామే అమ్ముకు నేలా జిల్లా కలెక్టర్ ఫారెస్ట్ అధికారు లతో మాట్లాడి చొరవ చూపాలని వేడుకుంటు న్నారు. అంతేకాకుండా అడవిలో లభించే కుంకుడు, చింత ,ఉసిరి, జాల గింజలు తామే అమ్ముకునేలా తగిన చర్యలు తీసుకో వాలని కోరుతున్నారు. అడవిని కాపాడు తున్న అడవి బిడ్డలని ఫారెస్ట్ అధికారులు అడవిలోకి వెళ్ళ నీయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా గిరిజనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుండడంతో గతంలో కంటే భిన్నంగా తాము అభివృద్ధి చెందుతామని ఆశలతో నంద్యాల జిల్లా వ్యాప్తంగా 14 మండలాల పరిధిలో ఉన్న 42 చెంచు గూడేల గిరిజన బిడ్డలు ఆశతో ఉన్నారు. చూడాలి మరి వీరి అభివృద్ధి పట్ల జిల్లా కలెక్టర్ ఏమాత్రం చర్యలు తీసుకుంటారో..



**జిల్లాలో గిరిజనులు మోస్తున్న ప్రధాన సమస్యలు**

1. ఆత్మకూరు మండలం కొత్త చెరువు గూడెంలో గత ప్రభుత్వం జగనన్న కాలనీ లో మంజూరు చేసిన 72 ఇళ్లకు ఫారెస్ట్ అధికారులు వ్యతిరేకించడంతో ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు.
2. బండి ఆత్మకూరు మండలంలోని నారపురెడ్డి చెంచు గూడెంలో ఉన్న చెరువును నింపేలా జారుడుబండ కాలువ దగ్గర తెలుగు గంగ పై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించడం ద్వారా దాదాపు 70 ఎకరాల గిరిజనుల భూములు సస్యశ్యామలం అవుతాయి
3. పెద్ద చెరువు గూడెంలో 2019 లో గిరిజనులకు ఇచ్చిన 50 ఎకరాలు మహానంది మండలంలో మరో 30 ఎకరాలు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములు నేటికీ అనుభవంలో లేదు.
4. నారపురెడ్డి గూడెంలో మరుగు దొడ్ల నిర్మాణంతో పాటు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములకు పాసు పుస్తకాలు మంజూరు చేయాలి.